# Sri A.S.N.M Government College (A), Palakol
# West Godavari Dist, A.P

## Department of Library Sciences
## Best Practice 2023-24

**Title of the Best Practice:** Newspaper Clippings of College Activities

### Objectives:

- To document and archive all news coverage related to college events, achievements, and activities.
- To create an accessible record of the institution's contributions to academics, sports, cultural events, and community service.
- To promote awareness and recognition of the college's initiatives among students and faculty.
- To use newspaper clippings as a reference for future event planning.

### Context:

Actively participate in a wide range of activities that often receive media attention. However, without a structured method for collecting and preserving these newspaper articles, valuable records get lost over time. This practice aims to maintain a well-organized archive of all news mentions related to the college, ensuring that every achievement and event is documented for future reference and institutional recognition.

### Practice:

5. Newspapers are monitored daily for articles related to the college's activities, faculty achievements, student accomplishments, and other notable mentions.
6. Clippings are cut, dated, and categorized based on the type of event (academic, sports, cultural, research, social service, etc.).
7. The clippings are then pasted in a register.
8. The archive is made accessible to students, faculty, and administration for reference and institutional documentation purposes.

### Problems Encountered:

- Difficulty in tracking all newspapers daily, especially local and regional editions.
- Preservation challenges, as paper-based archives may degrade over time.

### Resources Required:

- Subscriptions to newspapers
- A dedicated space for storing and displaying clippings

# సెమిస్టర్ ఫలితాల్లో ఏఎస్ఎన్ఎంకు ద్వితీయ స్థానం




మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్, ఏప్రిల్ 27 : స్థానిక ఏఎస్ ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రస్థాయిలో డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలి తాల్లో ఇంటర్న్‌షిప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజ రాజేశ్వరి తెలి పారు. కళాశాలలో శనివారం జరిగిన 57వ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈసందర్భంగా ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డులను పలు పోటీల్లో విజేతలకు బహుమ తులు అందజేశారు. అటానమస్ స్టేటస్‌ను పొడిగించినట్లు తెలిపారు. కార్యక్రమ ంలో వైస్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ, ఐక్యూఏసి కోర్డినేటర్ కె.భద్రాచలం, విద్యార్థి యూని యన్ కమిటీ కన్వీనర్ ఎన్ ఉషారాణి పాల్గొన్నారు.

27/4/2024

PRINCIPAL
Sri A.S.N.M. GOVT. COLLEGE (A
PALAKOL-534 260, W.G.DIST

SRI ASNM GOVT. DEGREE COLLEGE
PALAKOL, W.G.DT.
LIBRARY INCHARGE

సాక్షి

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు**

**నరసాపురం రూరల్:** మానవజాతి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం సౌత్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. మానవజాతి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను నిషేధించి క్యాన్సర్‌ను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పర్యావరణ సమతుల్యతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో తొలుత గ్రామంలో ప్రధాన రహదారి పక్కగా మొక్కలను నాటి, నీరుపోశారు. నాటిన మొక్కల పర్యవేక్షణను పట్టించుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో భాగంగా తడి, పొడిచెత్త వేరుచేసే డబ్బాలను పంపిణీ చేశారు. అనంతరం ప్లాస్టిక్ రహిత పచ్చని స్వచ్ఛ గ్రామంగా పేర్కొంటూ ముద్రించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు, దొంగ మురళీకృష్ణ, జీవీఆర్, బ్రహ్మాజీ, అయ్యప్పనాయుడు, దుర్గా ప్రసాద్, మైలాబత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణాన్ని సంరక్షించాలి..**

**నరసాపురం:** పర్యావరణాన్ని మనం సంరక్షిస్తే అది మనల్ని కాపాడుతుందని నరసాపురం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ అన్నారు. మండల న్యాయ సేవాసంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం మంచి మార్గమన్నారు. పర్యావరణ పరిరక్షణకు మనవంతు సాయంగా ప్లాస్టిక్ వాకడం మానేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి, న్యాయవాదులు సీహెచ్ దాన్యనాయుడు, పూర్ణి శ్రీనివాస్, సీహెచ్ వెంకటేశ్వరరావు, జీఎం వల్లభరావు పాల్గొన్నారు. స్థానిక ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న ఉచిత వేసవి విజ్ఞాన తరగతుల్లో పుస్తక పఠనం, యోగా, చెస్, పద్యాలు చదవడం, న్యూస్ పేపర్లు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. సనార ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి, ప్రముఖ రచయిత చేగొండి సత్యనారాయణమూర్తి, సైంటిస్ట్ సుబ్బారావు పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: సీతారాంపురం సౌత్‌లో డస్ట్‌బిన్‌లను పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ ముదునూరి

**పాలకొల్లులో..**

**పాలకొల్లు సెంట్రల్:** పర్యావరణాన్ని రక్షిస్తే ఆ పర్యావరణమే మనల్ని రక్షిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్. టి. రాజరాజేశ్వరి తెలిపారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో మన పరిసరాలను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మానవహారం ఏర్పాటు చేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి సుబ్బలక్ష్మి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వై విజయ్‌కుమార్, కుమారి, వి.సాయి తదితరులు పాల్గొన్నారు. స్థానిక అలాగే జీపీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ బాల వెంకట్, హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా 29వ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు వి.వెంకట్రావు, కొల్లాబత్తుల సూర్యకుమార్, గ్రంథాలయాధికారిణి వి.శాంతకుమారి, మేరి, నాగమణి పాల్గొన్నారు.

**పోడూరులో**

**పోడూరు:** పర్యావరణానికి ఎనలేని ప్రయోజనాలు చేకూర్చడానికి ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(వైహెచ్ఏఐ) పాలకొల్లు యూనిట్ అధ్యక్షులు పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిన్నూరులోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ ప్రాంగణంలో వైహెచ్ఏఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ పాలకొల్లు యూనిట్ అధ్యక్షులు కారుమూరి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ, సహాయ కార్యదర్శి సాలన సుబ్బారావు, మాజీ అధ్యక్షులు శిఖాకొల్లు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి రామలక్ష్మణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిన్నూరులోని శ్రీ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన ప్రభ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నంతరం తాకాబత్తుల వీరభద్రకుమారి ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లతో అందమైన బొమ్మల తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జిన్నూరు శాఖా గ్రంథాలయంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై ఈ నెల 7న విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, 8న వ్యాస రచన పోటీలు, 9న వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకురాలు బత్తుల జోగారత్నం తెలిపారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**పెనుగొండ:** పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుండడంతో అనేక అనర్థాలు తలెత్తుతున్నాయని, వీటి నివారణకు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా స్వీకరించాలని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్, జువాలజీ విభాగాలు సంయుక్తంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు టి దివాకర్, పి.మీరయ్య, ఎకో క్లబ్ కన్వీనరు డాక్టర్ కే శ్రీలక్ష్మి, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.లక్ష్మీ కాంతమ్మ, అటానమస్ అసిస్టెంట్ కంట్రోలర్ పీఎస్ ఫణి కృష్ణ, పీడీ డాక్టర్ బి.బాపిరెడ్డి, నేమాని శ్రీనివాస్, టి.సరేష్, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కొడమంచిలిలో**

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొడమంచిలి పంచాయతీలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు, కొడమంచిలి సర్పంచ్ సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రేవతి, ప్రియదర్శిని, పుష్పరాజ్యం, రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం: కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జడ్జి శ్రీనివాస్



పాలకొల్లు సెంట్రల్: ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల వద్ద మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు



పోడూరు: జిన్నూరులో మొక్కలు నాటుతున్న యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు, విద్యార్థులు




పెనుగొండ: ఎస్వీకేపీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు

సాక్షి

# సరస్వతి దేవి విగ్రహప్రతిష్ఠాపన



ఏఎస్ఎన్ఎం కళాశాలలో సరస్వతిదేవి విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాసు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యానారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహప్రతిష్ఠాపన చేశారు. గురువారం ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇంచార్జ్ కవురు శ్రీనివాస్ విగ్రహ నిర్మాణ వ్యయంతో నిర్మించిన సర్వసతి దేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో హోమం, ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, చందక సత్తిబాబు, కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు సంగినీడి రంగారావు, కారుమూరి రామలింగేశ్వరరావు, శ్రీనాథ్, నిమ్మకాయల రామకృష్ణ పాల్గొన్నారు.

సాక్షి

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో అడ్మిషన్ల గడువు పెంపు

**పాలకొల్లు సెంట్రల్:** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల గడువు జులై 5వ తేది వరకూ పొడిగిస్తున్నట్లు ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. 2023–24 సంవత్సరం నుండి డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం మొదలవుతుందన్నారు. ఈ నూతన విద్యా సంవత్సరం నుంచి బీకామ్ నుంచి (జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్), బీఏ నుంచి (ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీఎస్సీ నుంచి (మ్యాథ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ) 9 సింగల్ మేజర్ సబ్జెక్టు కోర్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 18న విద్యా మండలి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. జూన్ 19 నుండి జూలై 5 వరకూ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం కాలేజీలో ఉచిత సౌకర్యం కల్పించామన్నారు. కళాశాల ఎంపికకు జూలై 7 నుంచి 12 వరకూ వెబ్ ఐచ్ఛికాలను కాలేజీలో ఉచితముగా నమోదు చేసుకోవచ్చన్నారు. జూలై 16 న సీట్ల కేటాయింపు 17 నుంచి కళాశాలలో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పూర్తి వివరాలు కోసం 91438 39999, 91217 02721, 80748 78227, 99631 80348కు ఫోన్ చేయాలని కోరారు.

26/06/2023 | West Godavari(Narasapuram) | Page : 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# మాదక ద్రవ్యాలతో ఆరోగ్య సమస్యలు

**పాలకొల్లు సెంట్రల్:** నేడు యుక్త వయస్సులోనే కొందరు మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్నారని దాని వల్ల భవిష్యత్ పాడవుతుందని ఎస్ఈబీ సీఐ ఎల్ చిరంజీవి అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఛాంబర్స్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చిరంజీవి మాట్లాడుతూ 1987లో ఐక్యరాజ్యసమితి ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఏటా జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. యువత ముందు సరదాగా మత్తు పదార్థాలను అలవాటు చేసుకుని చివరకు వాటికే బానిసలుగా తయారవుతున్నారన్నారు. వీటి వల్ల శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ముందుగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎం సీతాహారిక, కె శైలజ కృష్ణవేణి, వి యామిని సుధాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారన్నారు. కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఎస్ఈబీ అధికారులు


న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది పోలిశెట్టి శ్రీరఘురామారావు


విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఎస్ఈబీ సీఐ ఎల్ చిరంజీవి

## పిల్లలను పర్యవేక్షించాలి

**పాలకొల్లు సెంట్రల్:** విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు వారి పట్ల ఎప్పుడూ స్నేహపూర్వకమైన పర్యవేక్షణ చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ వరలక్ష్మి అన్నారు. సోమవారం మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి వరలక్ష్మి మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి ప్రభాకరరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సీహెచ్ గణేశ్వరరావు, న్యాయవాదులు ఎం అనంతలక్ష్మి, ఆర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఎన్ఎం కళాశాలలో..

**పాలకొల్లు సెంట్రల్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణ ఎస్ఈబీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్ ఏర్పడుతుందన్నారు. ఎస్ఈబీ సీఐ ఎల్ చిరంజీవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగం వాటిని కలిగిఉండడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఒకసారి ఇటువంటి కేసుల్లో దొరికితే జీవితాంతం ఈ కేసులు వెంటాడుతూనే ఉంటాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఎస్ఈబీ అధికారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఏఎస్సై మార్‌లింగం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ బి సుబ్బలక్ష్మి, డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు టి కృష్ణ, జగపతిబాబు, పూజిత పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో అనారోగ్యం

**నరసాపురం రూరల్:** యువత మాదక ద్రవ్యాల మత్తులో శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని సీనియర్ న్యాయవాది, వైఎస్ కళాశాల ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురామారావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో వైయస్ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నక్క కుమార్‌రత్నం, ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, నారిన శ్రీనివాసరావు,న్యాయవాదులు దొంగ నర్శింహరావు, ప్రిన్సిపాల్ ఏపీవీ అప్పారావు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు వివరించారు.

సాక్షి

# ఘనంగా ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

**పాలకొల్లు సెంట్రల్:** విద్యార్థి భవిష్యత్‌లో ఏ రంగంలో అడుగు పెట్టాలనుకుంటున్నామో ఆ లక్ష్యం దిశగానే అడుగులు వేయాలని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ అన్నారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 56వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ సూర్యతేజ మాట్లాడుతూ విద్యార్థి లక్ష్యం ఎప్పుడూ చిన్నదిగా ఉండకూడదన్నారు. లక్ష్యం ఎప్పుడూ పెద్దగానే ఉండాలన్నారు. తాను 8వ తరగతి చదువుతున్నప్పుడే కలెక్టర్ కావాలనుకున్నానని ఆ లక్ష్యమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిందన్నారు. విద్యార్థికి ప్రధానంగా ఉండకూడని లక్షణం ఏమిటంటే నేను అది సాధించలేనేమోననే అభద్రతాభావం ఉండకూడదన్నారు. మనసు పెట్టి చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. ఏ లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నా ఈ వయస్సులోనే సాధ్యమవుతుందన్నారు. ఇతర దేశాల్లో చదువుకోవాలనే లక్ష్యం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం పరంగా సహకరిస్తామని అన్నారు. విద్యార్థి ఆలోచనా స్థాయి కూడా మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కాదని అంతర్జాతీయ స్థాయిలో ఆలోచించేంత షార్ప్‌గా ఉండాలన్నారు. దేశానికి నేటి యువతరమే ప్రధాన వనరని సూచించారు. రాబోయే టెక్నాలజీ కాలానికి మనమే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. కళాశాలలో కొన్ని సమస్యలు తెలిపారని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, సీపీడీసీ సెక్రటరీ డాక్టర్ బీవీ రాఘవయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ ఎం .సుబ్బలక్ష్మి, కళాశాల చైర్మన్ ఎస్‌వీ రంగారావు, సెక్రటరీ శ్రీనాథ్, ఇమ్మిడి రాజేష్, అద్దేపల్లి మోహన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



**ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ**

29/06/2023 | West Godavari(Narasapuram) | Page : 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఏఎస్ఎన్ఎం డిగ్రీ ఫలితాల విడుదల



సెమిస్టర్ ఫలితాలు విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేశారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ జూలై నెలలో జరిగిన రెండో, నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు తెలిపారు. రెండో సెమిస్టర్‌లో 82 శాతం , నాలుగో సెమిస్టర్‌లో 68 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.కృష్ణ, సీహెచ్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

05/08/2023 | West Godavari(Narasapuram)
| Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఎఎస్ఎన్ఎం కళాశాలకు నాక్ బి ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గ్రేడ్ లభించింది. 2017లో నాక్ బి గ్రేడ్ ఉండగా ఇప్పుడు అత్యుత్తమ పనితీరు, మెరుగైన వసతుల కల్పన విద్యాబోధనలతో బి ప్లస్ గ్రేడ్ సొంతమైంది. 55 సంవత్సరాల చరిత్ర కలిగి జిల్లాలోని ఏకైక ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కళాశాలగా గుర్తింపు పొంది నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడంపై కళాశాల సిబ్బంది, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిష్టాత్మక కళాశాలలో మారుతున్న కాలానుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వసతులు కల్పించారు. వర్చువల్ క్లాస్ రూమ్‌లతో, సీసీ కెమెరాలు అత్యాధునిక ల్యాబ్స్, లైబ్రరీలను ఏర్పాటు చేశారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో ఇటీవల జరిగిన నాక్ పర్యటనలో బి ప్లస్ గ్రేడ్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ నాక్ బి ప్లస్ గ్రేడ్ సాధించడానికి సహాయపడిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘం అందరికి ధన్యవాదాలు తెలిపారు.



పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల

Date: 2023-08-14, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com




4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

## పాలకొల్లు ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గ్రేడ్

పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గ్రేడ్ లభించింది. 2017లో నాక్ బి గ్రేడ్ ఉండగా ఇప్పుడు అత్యుత్తమ పనితీరు, మెరుగైన వసతుల కల్పన విద్యాబోధనలతో బి ప్లస్ గ్రేడ్ సొంతమైంది. 55 సంవత్సరాల చరిత్ర కలిగి జిల్లాలోని ఏకైక ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కళాశాలగా గుర్తింపు పొంది నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడంపై కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పశ్చిమగోదావరి జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/p3marq

## పాలకొల్లు: ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గ్రేడ్

పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గ్రేడ్ లభించింది. 2017లో నాక్ బి గ్రేడ్ ఉండగా ఇప్పుడు అత్యుత్తమ పనితీరు, మెరుగైన వసతుల కల్పన విద్యాబోధనలతో బి ప్లస్ గ్రేడ్ సొంతమైంది. 55 సం.ల చరిత్ర కలిగి జిల్లాలోని ఏకైక ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కళాశాలగా గుర్తింపు పొంది నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడంపై కళాశాల సిబ్బంది పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

VIJAYAWADA | WEDNESDAY | AUGUST 23, 2023

the pioneer





# Officials directed to create awareness of degree courses

PNS ■ BHIMAVARAM

District Collector P Prashanthi has said that awareness should be created among students on the degree courses from the Intermediate level itself so that they could choose the right courses.

The Collector here on Tuesday held a meeting with the government college principals and reviewed the various issues including contract lecturer's transfers.

Speaking on the occasion, the Collector discussed the educational system of the colleges. The students should be made aware from the intermediate level about the benefits of studying any courses after completion of intermediate education.

She felt that there is a need for lecturers who are trained as teachers to elaborate the curriculum up to the intermediate level. The Collector said that only if proper direction is given at the student stage itself, the students would be able to excel in the future and that responsibility is on the faculty.

Collector Prashanthi ordered that among the 26 contract lecturers working in various degree colleges in the district, those who have completed five years of service in the same college must be transferred as per the rules.

Principles of Government Degree College Bhimavaram RR DS College VKJ Prasuna, ASGDC Boys College Dr. T. Raja Rajeshwari, Palakollu DNR College Dr. P Sobharani, Dumpagadapa VV Giri College Dr. K. Sujatha, Tadepalligudem DRG College N. Venkateswara Rao, Ganapavaram S.CH.V.P.M.R. Dr. P. Nirmala, Tanuku SCI .M College CH Edukondalu, Superintendent of Government Degree Colleges Rajesh were among those who were present.

24-08-2023

# ఏఎస్ఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్‌కు సత్కారం

పాలకొల్లు వైభవ్ న్యూ గోదావరి ప్రతినిధి ఉదయ భాస్కర్: పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి) కళాశాల గతంలో బి గ్రేడ్ లో ఉండే కళాశాలను బి ప్లస్ రావడానికి కృషి చేసిన ఎస్ ఎల్ ఎన్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరి రాజేశ్వరిని కళాశాల కామర్స్ బ్లాక్ లో బుధవారం జరిగిన సభలో సత్కరించారు పూర్వ విద్యార్థులు దాతలు కాలేజీ సిబ్బంది సత్కరించారు రిటైర్డ్ ప్రిన్సిపల్ సంగినిడి వెంకట రంగారావు తన సోదరుడు దివంగత సంగినిడి సూరిబాబు పేరు మీద లక్ష రూపాయలతో అభివృద్ధి పనులు చేయించారు అలాగే ఇతర దాతల నుండి మొత్తం నాలుగు లక్షల రూపాయలు సేకరించి నాక్ బృందం వచ్చే రోజుకి కళాశాల సుందరంగా తీర్చిదిద్దారు దాంతో బృందం ఈ కళాశాలకు బి ప్లస్ ప్రకటించింది ముందు ముందు ఈ



కళాశాల గ్రేడ్ ఏ ప్లస్ వచ్చేలా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరితో పాటు పూర్వ విద్యార్థులు దాతలు అన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ కళాశాలను అభివృద్ధి చేసి బి ప్లస్ గ్రేడ్ ను రావడానికి సహకరించిన పూర్వ విద్యార్థులకు దాతలకు కళాశాల సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నూలు బాలసుబ్రమణ్యాం వేదాలు నాగరాజు జీఎస్ఎన్ మూర్తి కె.వి నరసింహం అద్దేపల్లి బాలు వైస్ ప్రిన్సిపల్ టీ కృష్ణ ఉషారాణి కె భద్రాచలం రామకృష్ణ జెడి శ్రీనివాసరావు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఏ ఎస్ ఎన్ ఎం కళాశాల కు బి ప్లస్ గ్రేడ్ అభినందన సభ




**పాలకొల్లు ఆగస్టు 23 శ్రీ చక్ర**

పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి) కళాశాల గతంలో బి గ్రేడ్ లో ఉండే కళాశాలను బి ప్లస్ రావడానికి కృషి చేసిన ఏ ఎస్ ఎం ఎం గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరి రాజేశ్వరిని కళాశాల కామర్స్ బ్లాక్ లో బుధవారం జరిగిన అభినందన సభలో సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు పూర్వ విద్యార్థులు దాతలు కాలేజీ సిబ్బంది సత్కరించారు రిటైర్డ్ ప్రిన్సిపల్ సంగినిడి వెంకట రంగారావు తన సోదరుడు దివంగత సంగినిడి సూరిబాబు పేరు మీద 1 లక్ష రూపాయలతో అభివృద్ధి పనులు చేయించారు అలాగే ఇతర దాతల నుండి మొత్తం నాలుగు లక్షల రూపాయలు సేకరించి నాక్ బృందం వచ్చే రోజుకి కళాశాల సుందరంగా తీర్చిదిద్దారు దాంతో నాకు బృందం ఈ కళాశాలకు బి ప్లస్ ప్రకటించింది ముందు ముందు ఈ కళాశాల గ్రేడ్ వన్ వచ్చేలా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరితో పాటు పూర్వ విద్యార్థులు దాతలు అన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ కళాశాలను అభివృద్ధి చేసి బి ప్లస్ గ్రేడ్ ను రావడానికి సహకరించిన పూర్వ విద్యార్థులకు దాతలకు కళాశాల సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నూలు బాలసుబ్రమణ్యం వేదాలు నాగరాజు జిఎస్ఎన్ మూర్తి కె.వి నరసింహం అద్దేపల్లి బాలు వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ ఉషారాణి కె భద్రాచలం రామకృష్ణ జెడి శ్రీనివాసరావు కే శ్రీనివాస్ పెద్దలు పాల్గొన్నారు




## పాలకొల్లు: డిగ్రీ కళాశాలలో భారీ ర్యాలీ

పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు భారతదేశ సైంటిస్టులు, ఇస్రో గొప్పదనాన్ని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ టి. కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ జి.మహేష్, డా. వి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# 'ఎఎస్ఎన్ఎం'లో డిగ్రీ హానర్స్ కోర్సులకు అనుమతి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడు డిగ్రీ హానర్స్ కోర్సులకు నాలుగో సంవత్సరం ప్రవేశాలకు కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారు అనుమతి ఇచ్చినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో నాలుగో సంవత్సరం డిగ్రీ హానర్స్ ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు చెప్పారు. బిఎస్సి కెమిస్ట్రీ, బి.కామ్ (జనరల్), బిఎ (ఎకానమిక్స్) డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు.

Date: 2023-08-29, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకంకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ కళా శా లలో తెలుగు, మాథ్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఎంఎస్సీ ఆక్వా కల్చర్ సబ్జెక్టులకు సంబంధించిన అతిథి అధ్యాపకులను నియమించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నా రు. పైన సంబందిత సబ్జెక్టుల్లో పీజీ, డిగ్రీలో కనీసం 55 శాతం పైన మార్కులు కలిగి ఉండాలన్నారు. అదనపు అర్హతలుపీహెచ్‌డి, ఎన్ఈటీ, ఏపీ సెట్, బోధనలో అనుభవం కలిగి ఉండాలన్నారు. ఐసీటీ టూల్స్ ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో బోధించగలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌కి డిగ్రీ, డీటీపీ అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సెప్టెంబర్ ఆ లోపు కళాశాల కార్యాలయం నందు నేరుగా లేక పోతే మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్సులు తీసుకుని కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

డాక్యుమెంట్ పోయినది

పశ్చిమగోదావరిజిల్లా. పాలకొల్లు మండలం, పాలకొల్లు కాపురస్తులు ఐందేల విల్సాన్ బాబు తండ్రి: లేటు ఆనంద్ రావు గారికి సంబంధించిన స్థలం ఆర్.ఎస్.నెం.343 డోర్.నెం.1-1-6, డాక్యుమెంట్ నెంబరు 1258/1990, 484-5-0 చ॥గ॥ ఎల్.ఆర్.పేట

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి - పాలకొల్లు**

అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో తెలుగు, మాథ్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఎంఎస్‌షి, ఆక్వాకల్చర్ సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ కనీసం 55 శాతం పైగా మార్కులున్న వారు అర్హులని తెలిపారు. పిహెచ్‌డి, నెట్, ఎపి సెట్ బోధధన అనుభవం కలిగి ఐసిటి టూల్స్ ద్వారా ఆన్‌లైన్ విధానం ద్వారా బోధించే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఒక కంప్యూటర్ ఆపరేటర్ కావాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులు, సర్టిఫికెట్లతో ఈ నెల 6వ తేదీలోపు కళాశాలలో అందజేయాలని తెలిపారు.

Date: 2023-09-01, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ప్రజాశక్తి

# ఘనంగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ కొబ్బరి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ కొబ్బరి ఆర్థిక, ఆరోగ్య, ఆధ్యాత్మిక ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణ, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ భద్రాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, వృక్షశాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

06-09-2023

ఈనాడు
epaper.eenadu.net

# నిరంతర కృషితోనే ఉన్నతస్థాయి



పెనుగొండ ఎంపీడీవో కార్యాలయంలో..

**నరసాపురం, మొగల్తూరు, తూర్పుతాళ్లు, న్యూస్‌టుడే:** విద్యార్థి దశలో క్రమశిక్షణ, నిరంతర విద్యా సముపార్జన, నిరంతర కృషితో ఉన్నత స్థాయి చేరుకోవచ్చునని రాష్ట్ర బాలల సంరక్షణ కమిషన్ జె. రాజేంద్రప్రసాద్ అన్నారు. నరసాపురం మండలం ఎల్‌బీచర్ల గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ పి.జాకబ్‌రాజు, వైస్‌ప్రిన్సిపల్ ఎం.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నరసాపురం మిషన్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. సూర్యకళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక గన్నాబత్తుల పెదతాత తులసమ్మ తెలగా కల్యాణ మండపంలో రాయల్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులను కార్యవర్గ సభ్యులు సన్మానించారు. బీజీబీఎస్ మహిళా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.

**ఆచంట, పెనుగొండ, న్యూస్‌టుడే:** కోడేరులో యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్లను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. క్లబ్ జిల్లా నాయకులు చల్లా శ్రీను, గణేశుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పెనుగొండ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో డి.శుభాకరరావు మాట్లాడారు. ఎంపీడీవో ఎస్.శ్రీనివాస్‌దొర ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భూపతిరాజు జవహర్‌లాల్ రాజు, బీవీ గుప్తా, ఎన్‌వీఎస్‌కేఎస్ రామలింగేశ్వరరావు, పి.రామకృష్ణ, కె.జెస్సీకుమారిలను సత్కరించారు. ఎస్‌వీకేపీ పితాని వెంకన్న జూనియర్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులను సత్కరించారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పెనుగొండ సర్పంచి నక్కా శ్యామలాసోని ఉపాధ్యాయులను సత్కరించారు.

**పాలకొల్లు పట్టణం, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** స్థానిక ఏఎస్ఎస్ఎం డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ పి.కృష్ణను ఘనంగా సత్కరించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఉపాధ్యాయులు ఆర్.భవానీప్రసాద్, ఉన్నమట్ల చిన్నయ్యను ఘనంగా సత్కరించారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపి తదితరులు పాల్గొన్నారు. లంకలకోడేరులో జడ్పీ ఉన్నత పాఠశాల, ఉల్లంపర్రు సబిత జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో గుమ్మాళ్ల వీరస్వామి మాట్లాడారు.



నరసాపురం: ఉపాధ్యాయులతో ప్రసాదరాజు



పాలకొల్లులో..

Date : 06/09/2023 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo :

06-09-2023

# ప్రిన్సిపాల్ రాజేశ్వరికి సత్కారం



పాలకొల్లు నుంచి వైభవ్ న్యూ గోదావరి ప్రతినిధి ఉదయభాస్కర్: గురుపూజోత్సవం సందర్భంగా శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ తిరువీధుల రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణను యునైటెడ్ కాపు వనిత సర్వీస్ క్లబ్, లయన్స్ రూరల్ సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఇరువురిని ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికచేసి, కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ బి ప్లస్ గ్రేడ్ రావడానికి కృషిచేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజరాజేశ్వరిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, విశ్రాంత ప్రిన్సిపల్ సంగినీడి వెంకట రంగారావు, కాపు యునైటెడ్ సర్వీస్ క్లబ్ అధ్యక్షులు మంగిన అరుణ, లయన్స్ రూరల్ క్లబ్ అధ్యక్షులు జోగి రెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు గురుపూజోత్సవం సందర్భంగా విద్యార్థులకు కళాశాల సిబ్బందికి నిర్వహించిన వివిధ క్రీడల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ అధ్యాపకులను సన్మానించారు.

సాక్షి

# అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. తెలుగు, మాథ్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఎంఎస్సీ ఆక్వాకల్చర్ సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ ఆక్వాకల్చర్, జువాలజీ, ఎంసీఏ, ఎంటెక్, డిగ్రీలో కనీసం 55 శాతం లేదా పైన మార్కులు కలిగి ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. అలాగే అదనపు అర్హతలు పీహెచ్‌డీ, నెట్, ఏపీ సెట్‌తో పాటు బోధన అనుభవం కలిగి ఐసీటీ టూల్స్ ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానం ద్వారా బోధించగలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ఈ నెల 18లోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 21 నుంచి ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

13/09/2023 | | Page : 11
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో మాథ్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఎంఎస్‌సి ఆక్వాకల్చర్, సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ ఆక్వాకల్చర్, జువాలజీ, ఎంసిఎ, ఎంటెక్, డిగ్రీ కనీసం 55 శాతం పైన మార్కులున్న అభ్యర్థులు అర్హులని తెలిపారు.అదనపు అర్హతలు పిహెచ్‌డి, బోధన అనుభవం కలిగి ఐసిటి టూల్స్ ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానం ద్వారా బోధించగల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులు, సర్టిఫికెట్లు ఈనెల 18వ తేదీలోపు కళాశాల ఆఫీసులో అందజేయాలని, మెయిల్ ద్వారా పంపాలని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 21 ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు  హాజరు కావాలని కోరారు.

Date: 2023-09-13, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# ఫెడల్ టూ ఫ్రీడం సైకిల్ ర్యాలీకి ఏఎస్ఎన్ఎం విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: సామాజిక న్యాయం, సెక్సువల్ వేధింపులు, ఎడ్యుకేషన్ వంటి పలు అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ సైకిల్ ర్యాలీ ఏర్పాటుచేస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫెడల్ టూ ఫ్రీడం-23 స్టూడెంట్స్ సైకిల్ ర్యాలీకి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ అండ్ రెడ్ రోప్ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఫెడల్ టూ ఫ్రీడం సైకిల్ ర్యాలీకి కళాశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం విద్యార్థులు గుంటూరు బయలుదేరి వెళ్లారన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.రామకృష్ణ, వి.విజయలక్ష్మి, పీడీ జి.మ

21/09/2023 | West Godavari
(Narasapuram) | Page : 3
Source : https://epaper.sakshi.com/



4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం
Lokal App

# పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాంతి దినోత్సవం

పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. టి. రాజరాజేశ్వరి అధ్యక్షత వహించి అంతర్జాతీయ శాంతి దినోత్సవం విశిష్టత గురించి వివరించారు. 2001 సెప్టెంబర్ 21వ తేదీన అంతర్జాతీయ శాంతి దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందని, నాటి నుండి అన్ని దేశాలు జరుపుకుంటున్నాయి అన్నారు.

By Polisetty Tirumala Venkateswara Rao 21 సెప్టెం. 23

Lokal App డౌన్‌లోడ్ చేసుకోండి
Google Play లో దీన్ని పొందండి

సాక్షి

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో శాంతి దినోత్సవం

పాలకొల్లు సెంట్రల్: భారతదేశం మొదటి నుంచి శాంతికాముఖ దేశమని అహింస ద్వారా శత్రువులను జయించవచ్చని నిరూపించిన దేశం భారతదేశమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. గురువారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితి 2001 సెప్టెంబర్ 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో పొలిటికల్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ టి కృష్ణ, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ విజయలక్ష్మి, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

22/09/2023 | West Godavari(Narasapuram) |
Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

పాల్గొన్నారు.

**పాలకొల్లు:**పాలకొల్లు శ్రీఅద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తిలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఇన్‌ఛార్జి టి.కృష్ణ, ఉషారాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు

Date: 2023-09-22, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో జాతీయ సేవా దినోత్సవం



**జాతీయ సేవా దినోత్సవంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి**

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థుల్లో సేవధృక్పథం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. శనివారం అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజ రాజేశ్వరి మాట్లాడుతూ సమాజంలో జరిగే సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనాలన్నారు. ఒక్కో కళాశాల విద్యార్థులు ఒక్కో గ్రామాన్ని దత్తతగా తీసుకుని పరిసరాలను పరిశుభ్రం చేయడం వల్ల కలుషితం లేని పరిశుభ్రమైన సమాజాన్ని ప్రజలకు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం .రామకృష్ణ, డాక్టర్ వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

24/09/2023 | West Godavari(Narasapuram) |
Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి



మొక్కలు నాటుతున్న సభ్యులు

# ఎంఎస్ఎన్ఎం కళాశాలకు మొక్కలు అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులోని ఎంఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థానిక లయన్స్ క్లబ్ వారు 100 మొక్కలు అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం.జోగిరెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ సతీశ్‌కుమార్, ఎన్.శైలజ, కార్యదర్శి ఎస్.సుబ్బారావు, కోశాధికారి కె.అజయ్ కుమార్, సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం వృక్షశాస్త్రం విభాగం, ఎకో క్లబ్, ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ లయన్స్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 2023-10-05, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న
ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, లయన్స్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ అందించిన 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించుకోవడమే కాకుండా భావితరాల ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన పట్టణ, గ్రామాలను అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ ఎం.జోగిరెడ్డి, సీహెచ్ సతీష్‌కుమార్, ఎన్.శైలజ, ఎస్.సుబ్బారావు, కె.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

05/10/2023 | West Godavari(Narasapuram) |
Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం



సభలో మాట్లాడుతున్న వక్తలు

# వృద్ధులను గౌరవించాలి

**పాలకొల్లు :** విద్యార్థులు వృద్ధులను గౌరవించాలని పలువురు వక్తలు తెలిపారు. స్థానిక ఎంఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో సీనియర్ సిటిజన్స్ పట్ల మన ప్రవర్తనపై అవగాహన సదస్సు ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి అందే రంగారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ షేక్ సిలార్, పాలకొల్లు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంగా నరసింహారావు, సంఘం గౌరవాధ్యక్షులు తిరుమల రాజు పాల్గొన్నారు. వృద్ధుల పట్ల మంచి ప్రవర్తనతో ఉండాలని, బాధ్యతగా ప్రవర్తించాలని, సమాజంలో పెద్దలందరిని గౌరవంగా చూడాలని, విద్యార్థులను కోరారు.

Date: 2023-10-06, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com




4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం
Lokal App

# పాలకొల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్ క్యాంపులు

పాలకొల్లు ఎంఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం హెల్త్ కేర్ సెంటర్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డెంటల్ ఎవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డా. టి. రాజరాజేశ్వరి అధ్యక్షత వహించి దంతాలను సంరక్షించుకోవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# ఎస్ ఎన్ ఎమ్ కళాశాల విద్యార్థులకు దాండియా శిక్షణ

పాలకొల్లు నుంచి వైభవ న్యూ గోదావరి నెట్వర్క్ ప్రతినిధి ఉదయభాస్కర్: పాలకొల్లులో శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు దాండియా శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజేశ్వరి శనివారం ప్రారంభించారు కళాశాల సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో దాండియా శిక్షణ నిర్వహించారు దాండియా నేర్పించడానికి రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఎన్. భాగ్యలక్ష్మి, విద్యార్థినిలకు దాండియా శిక్షణను ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి .కృష్ణ ,సాంస్కృతిక విభాగం కన్వీనర్ డాక్టర్ వి. విజయలక్ష్మి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు



ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# కళాశాలలో దాండియా నృత్యాలకు శిక్షణ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎంఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కల్చరల్ విభాగం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా దాండియా శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి శనివారం ప్రారంభించారు. దాండియా నేర్పించడానికి రిసోర్స్‌పర్సన్‌గా డాక్టర్ ఎన్.భాగ్యలక్ష్మి, పాలకొల్లు విచ్చేసి విద్యార్థినులకు శిక్షణను ప్రారంభించారు. భాగ్యలక్ష్మికి కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ, సాంస్కృతిక విభాగం కన్వీనర్ డాక్టర్ వి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

Date: 2023-10-08, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com




## డిసెంబర్ 2న పాలకొల్లు డిగ్రీ కాలేజీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాలకొల్లు ఎంఎస్ఎన్ఎం  ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 2 న "హెటెరో డ్రగ్స్ ఫార్మా" క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. రాజరాజేశ్వరి తెలిపారు. డిగ్రీ, పీజీలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా చదివి, 2020, 21, 22, 23 సంవత్సరాల్లో పాసైన విద్యార్థులకు ఎన్. ఆర్. సి పరిధిలో గల తమ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

10:16 pm,28th Nov 2023

సాక్షి

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి


నరసాపురం: ప్రభుత్వాసుపత్రి వద్ద ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి


పాలకొల్లు అర్బన్: ప్రభుత్వాసుపత్రిలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పాలకొల్లు సెంట్రల్: హెచ్ఐవీ పేషెంట్లకు నిత్యావసరాలు అందిస్తున్న దాతలు

**నరసాపురం:** ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా నరసాపురం ప్రభుత త్వాసుపత్రి ఐసీడీఎస్ విభాగం, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైయివేట్ కళాశాలల విద్యార్థులతో కలిసి ఎయిడ్స్ అవగాహనా ర్యాలీ చేశారు. ఏరియా ప్రభుత్వాసుపత్రి వద్ద ర్యాలీని ప్రారంభించిన ముదునూరి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం ఎయిడ్స్ మరింత భయపెట్టిందని, సమాజానికి ప్రమాదకరంగా మారిందన్నారు. తర్వాత కాలంలో ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతో ఎయిడ్స్ ప్రమాదం కొంతవరకూ తగ్గిందని చెప్పారు. అయితే ఈ మహమ్మారిని పూర్తిగా తరిమి కొట్టాల్సిన అవసరమైతే ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాన్ హారీసన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవన విధానంతో ఎయిడ్స్‌ను తరిమికొట్టొచ్చని చెప్పారు. గర్భం దాల్చిన తరువాత భార్యా, భర్తలు తప్పనిసరిగా ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలని చెప్పారు. ఐసీటీసీ ప్రతినిధి జేసుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేస్తారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ సాగింది. అంబేడ్కర్ సెంటర్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, వైఎన్, స్వర్ణాంధ్ర, బీజీబీఎస్ మహిళా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

**పాలకొల్లు అర్బన్:** ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డా. అద్దాల ప్రతాప్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. గర్భిణులకు ఎయిడ్స్ వ్యాధి సోకితే పుట్టబోయే బిడ్డకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డా.ఎం నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ ఎలిజబెత్, ఫార్మాసిస్ట్ పీవీ స్వామి, సూపర్‌వైజర్లు జీ ఉదయచంద్ర, ఎస్‌కే అమశేశ్వరరావు, డి కమల, కె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో....

ఎయిడ్స్ వ్యాధి సోకకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే వ్యాధి సోకిన వ్యక్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకుంటే జీవిత కాలం బతకవచ్చని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా.చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎయిడ్స్ అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ పి విజయకుమారి, వైద్యులు సుధీర్, రాంబాబు, రిచర్డ్‌బూన్, పి ఉష, సునీత, ప్రశాంతి, భవాని, రేణుక, స్టాఫ్ నర్సులు పద్మావతి, ఫాతిమాబీ, సుజాత, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాల పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి.యామిని అధ్యక్షతన పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యామిని మాట్లాడుతూ హెచ్ఐవీ సోకిన పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు. దత్తత గ్రామాలైన యాళ్లవానిగరువు, అడవిపాలెం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి విజయలక్ష్మి, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి జోత్స్న తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, పి.విజయలక్ష్మి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా 25 మంది బాధిత మహిళలకు వారి పిల్లలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు, సెక్రటరీ కలిదిండి రామరాజు, ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎస్‌వీఆర్‌ఎం పాఠశాలలో

స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక వీవర్స్ కాలనీ పీహెచ్‌సి సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షలు చేసి ప్రతి విద్యార్థికి హిమోగ్లోబిన్ పది శాతం ఉందని తెలియజేశారు. ప్రతీ గురువారం ప్రభుత్వ సరఫరా చేస్తున్న ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్‌ను భోజనం అనంతరం విద్యార్థులకు వేయాలని ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానిప్రసాద్‌కు సూచించారు.


Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఎయిడ్స్ నివారణపై అవగాహనా ర్యాలీ



గణపవరంలో అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - గణపవరం

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గణపవరంలో కమ్యూనిటీ పారా మెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ యూనిట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారా మెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ జిల్లా అధ్యక్షులు ఎఆర్‌కె.పరమేశ్వరులు మాట్లాడుతూ ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన పెంచడం కోసం గ్రామంలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యాధితో మరణించినవారి కుటుంబాల వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మండల అధ్యక్షులు కె.సత్యనారాయణమూర్తి, కార్యదర్శి వి.శివశ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కోశాధికారి కె.అప్పారావు, పిహెచ్‌సి డాక్టర్ పి.సంతోషనాయుడు, సిహెచ్‌ఒ జాలాది విల్సన్‌బాబు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

**పాలకొల్లు :** పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి.యామిని అధ్యక్షతన ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దత్తత గ్రామాలైన యాళ్లవానిగరువు, అడవిపాలెంలో కూడా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు ఎయిడ్స్‌పై ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యాళ్లవానిగరువు, అడవిపాలెం సచివాలయాల సెక్రటరీలు, విఆర్ఒలు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి.విజయలక్ష్మి, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి.జ్యోష్ణశ్రీ, ఎన్ఎస్ఎస్ మెంబర్స్ డి.మన్మధరావు, సిహెచ్.రవికుమార్, కె.పార్థసారథి, ఫిజికల్ డైరెక్టర్ జి.మహేష్ పాల్గొన్నారు.

**పాలకొల్లు రూరల్ :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పిహెచ్ఎన్ ఎలిజబెత్, ఫార్మసిస్ట్ పివి.స్వామి, సూపర్‌వైజర్లు జి.ఉదయచందర్, ఎస్‌కె.అమలేశ్వరరావు, డి.కమల, కె.సతీష్, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

**ఆకివీడు :** స్థానిక సర్ ఆర్థర్ కాటన్ వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వ గీతి టైప్, ఫొటో స్టాట్ సంస్థ అధినేత డివిడి.కృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో ఎయిడ్స్ రోగులకు దుప్పట్లు, భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు వృద్ధుల సంఘం అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య అధ్యక్షత వహించారు. సిఐ కెవివి.సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చలంకూరు చలపతిరావు, బొబ్బిలి బంగారయ్య పాల్గొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ ఆకివీడు ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పౌష్టికాహారం పంపిణీ చేశారు.

**తణుకు రూరల్ :** తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని ఎఆర్‌టి సెంటర్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తణుకు ఒకటో అదనపు జిల్లా జడ్జి పివిఎన్.రంజిత్‌కుమార్, ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటిండెంట్ వి.అరుణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌టి సెంటర్ వైద్యాధికారి సుంకవల్లి రామకృష్ణ, ఎంఎల్ఎస్‌సి మెంబర్ ఎం.సుబ్బయ్య, సీనియర్ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి పాల్గొన్నారు.

**నరసాపురం టౌన్ :** నరసాపురం ప్రభుత్వాసుపత్రిలో సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్, ఇతర ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నరసాపురం బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాద రాజు, ఎస్ఐ బిఎస్‌డిఆర్.ప్రసాద్, స్వర్ణాంధ్ర కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వి.మాణిక్యాలరావు, ఎంవి.కృష్ణమోహన్, స్వర్ణాంధ్ర కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

MUNICIPAL C
e-PROCUREM
266-268/Genera
The Commissioner, M
from interested, eligible b
Bore Wells at various p
Total No. of works is 3 w
Tender schedules a
place from 02-12-202
07-12-2023. Further d
market place at www
Commissioner, Munici
(Phone/ Fax: 08812-24

Date: 2023-12-02, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 10 మంది ఎంపిక

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో హెటెరో డ్రగ్స్ ఫార్మా కంపనీలో క్యుఎ/క్యుసి ప్రొడక్షన్ విభాగాల్లో ఉద్యోగాల ఎంపికలో జిల్లా వ్యాప్తంగా 30 మంది హాజరవ్వగా పది మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ప్రారంభ సభలో ప్రిన్సిపల్ మాట్లాడారు. సభకు అతిథిగా శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ ప్రొఫెసర్ బి.ఆండాళ్లు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి ఆఫర్ లెటర్స్ అందించారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో కళాశాల జెకెసి కో-ఆర్డినేటర్ కె.భద్రాచలం, డాక్టర్ వి.యామిని, జెకెసి ట్రైనర్ ఎం.కిరణ్‌కుమార్, పి.శ్రీనివాసరావు, హెటేరో హెచ్ఆర్.విజయ్ పాల్గొన్నారు.

Date: 2023-12-03, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# నేడు ఏఎస్ఎన్ఎం కళాశాలలో ఆక్వా కల్చర్‌పై సెమినార్

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జువాలజీ, ఆక్వా కల్చర్, కళాశాల ఐక్యూఏసీ సహకారంతో ఆక్వా కల్చర్ పురోగతి, సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై జాతీయ సెమినార్ ఏర్పాటు చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. ఉదయం 10 గంటలకు కళాశాలలో ఏలూరులోని ఏపీ పాల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి వివిధ యూనివర్శిటీల నుంచి రిసోర్స్ పర్సన్స్ రావడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

19/12/2023 | West Godavari(Narasapuram) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఎఎస్ఎన్ఎం కళాశాలలో నేడు జాతీయ సెమినార్

**పాలకొల్లు** :పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 19వ తేదీ మంగళవారం జువాలజీ, ఆక్వాకల్చర్ విభాగం సారధ్యంలో, కళాశాల ఐక్యుఎసి సహకారంతో ఆక్వాకల్చర్ వ్యవసాయం, పురోగతి, సవాళ్లు అవకాశాలు అంశంపై జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏలూరు వారితో కలిసి ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. జిల్లా, పరిసర ప్రాంతాల్లో ఆక్వా కల్చర్ పరిశ్రమ అధికంగా ఉందన్నారు. వివిధ యూనివర్సిటీల నుంచి రిసోర్స్ పర్సన్లు ముఖ్య అంశాలను క్షుణ్ణంగా వివరిస్తారని తెలిపారు. ఈ సెమినార్‌లో సుస్థిర పద్ధతులు, నీటి నాణ్యత, నిర్వహణ, కచ్చితమైన ఆక్వాకల్చర్ పద్ధతులపై దృష్టి సారించి ఆక్వాకల్చర్‌లో తాజా సాంకేతిక ఆవిష్కరణలను, పర్యావరణ ప్రభావం, వ్యాధి నిర్మూలన, సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు ఆక్వాకల్చర్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్‌స్వామి, జాయింట్ డైరెక్టర్, కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ మంగళగిరి, వక్తలుగా ప్రొఫెసర్ ఎ.మట్టారెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం ప్రొఫెసర్ జి.సింహాచలం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీ, ఆక్వాకల్చర్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు. ప్రొఫెసర్ సి.మంజులత, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీ, ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం కె.వెంకటేశ్వరరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు విలువైన సందేశాలను, సలహాలను తెలియజేస్తారని ప్రిన్సిపల్ తెలిపారు. ఆక్వా కల్చర్ సెమినార్‌లో పాల్గొనే ఆసక్తి గల విద్యార్థులు, అధ్యాపక మిత్రులు, పరిశోధన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఆహ్వానం తెలిపారు. వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ జువాలజీ విభాగాపతి డాక్టర్ ఎం.రామకృష్ణను సంప్రదించాలని, విద్యార్థులందరూ పాల్గొని ఈ సెమినార్‌ను జయప్రదం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.

Date: 2023-12-19, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# ఆక్వా సాగు పురోగతిపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి శాఖ సహకారంతో 'ఆక్వా సాగులో పురోగతి సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై మంగళవారం జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మట్టారెడ్డి మాట్లాడుతూ ఆక్వా సాగులో సీఆర్ఐఎస్పీఆర్-సీఏఎస్ జీన్ ఎడిటింగ్ టెక్నాలజీ పద్ధతులను వివరించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడుతూ స్థిరమైన వ్యవసాయం, సంప్రదాయక పద్ధతులతో డిమాండ్, పర్యావరణ అనుకూలతలపై వివరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రొపెసర్ సి.మంజులత ఆక్వాకల్చర్ అనుకూల వ్యూహాలపై వాతావరణ మార్పుల ప్రభావాలపై, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏలూరు కె.వెంకటేశ్వరరావు పర్యావరణ ప్రభావాన్ని వివరించారు. ఆక్వారంగం ఇబ్బందులకు జాతీయస్థాయిలో జరుగుతున్న ఈ సెమినార్ ఎంతగానో ఉపయోగపడతాయని వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సెమినార్‌లో వివిధ కళాశాలలకు చెందిన 150 మంది పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి, అధ్యాపకులు డాక్టర్ ఎం.రామకృష్ణ, కృష్ణ పాల్గొన్నారు.



ఆక్వా సెమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్లు

20/12/2023 | West Godavari(West Godavari District) | Page : 12
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఎఎస్ఎన్ఎం కళాశాలలో జాతీయస్థాయి సెమినార్

**ప్రజాశక్తి - పాలకొల్లు**

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆక్వా కల్చర్‌పై జాతీయ స్థాయి సదస్సు మంగళవారం నిర్వహించారు. రొయ్యలు, చేపల సాగులో పురోగతి, సవాళ్లు, అవకాశాలు అంశంపై సదస్సు నిర్వహించారు. సద స్సును ఏలూరు కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో వివిధ ఆక్వా ఉత్పత్తుల సంస్థలు సంయుక్తంగా కళాశాల జంతు శాస్త్ర విభాగం, ఆక్వా కల్చర్ విభాగం ఐక్యూఎసి ద్వారా నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎ.మట్టారెడ్డి, ప్రొఫెసర్ జి.సింహాచలం, ప్రొఫెసర్ సిహెచ్.మంజులత, కె.వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఆదికవి నన్నయ యూనివర్శిటి జువాలజీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ మట్టారెడ్డి, గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ జువాలజీ, ఆక్వాకల్చర్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ జి.సింహాచలం, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ జువాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సి.మంజులత పొల్యూషర్ ఏలూరు కంట్రోల్ బోర్డు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ సదస్సుకు సుమారు 150 మంది వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను అందించారు. ప్రస్తుతం ఆక్వా రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు జాతీయస్థాయిలో జరుగుతున్న ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు వక్తలు అన్నారు. ఈ కార్యక్రమానికి జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.రామకృష్ణ కన్వీనర్‌గా వ్యవహరించారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వక్తలు

Date: 2023-12-20, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com




## పాలకొల్లు: విజయవంతంగా ఆక్వాకల్చర్‌పై సెమినార్

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం  ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆక్వాకల్చర్‌పై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. రొయ్యలు, చేపల సాగులో పురోగతి, సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సును ఎపీ కాలుష్య నియంత్రణ మండలి, ఏలూరు వారి సహకారంతో వివిధ ఆక్వా ఉత్పత్తుల సంస్థలు సంయుక్తంగా కళాశాల జంతు శాస్త్ర విభాగం ,ఆక్వాకల్చర్ విభాగం  ఐక్యూఏసి  ద్వారా నిర్వహించారు. అతిథులుగా డా. ఏ. మట్టారెడ్డి పాల్గొన్నారు.

09:53 pm,19th Dec 2023

సాక్షి

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**పాలకొల్లు సెంట్రల్:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పట్టణంలో పలు పాఠశాలలు, కళాశాలల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో, బీవీఆర్ఎం బాలికోన్నత పాఠశాలలు, చాంబర్స్ కళాశాల, ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి మాటాడుతూ రామానుజన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాయపూడి భవానీ ప్రసాద్, చాంబర్ కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**రామాజన్ జీవితం ఆదర్శనీయం**

**పెనుగొండ:** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జీవితం గొప్ప ఆదర్శనీయమని, రామానుజన్ సిద్ధాంతాలను ఆచరిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకొంటారని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ 137 జయంతిని పెనుగొండ ఎస్వీకేపీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రి ప్రభుత్వ కళాశాల గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ కె.నవీన్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు.



**పాలకొల్లు సెంట్రల్:** రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లోని విజేతలకు బహుమతీ ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి కవిత కుమారి, బి మామిళ్ల, కేఎల్వి దుర్గాంబ, ఎస్ శ్రీనివాస రావు, వై.కృపావరం. డీవీఎస్ శర్మ, సి.దివాకర్ పాల్గొన్నారు.

**మొగల్తూరులో..**

**మొగల్తూరు:** ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరులోని పెన్మత్స రంగరాజు ఉన్నత పాటశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వర్ధమని రవి సర్కార్, ఉపాధ్యాయులు ఎన్‌వీవీ సత్యనారాయణ, జాన్‌బాబు, ఎస్.ఉషామాధవి పాల్గొన్నారు.

**నరసాపురంలో..**

**నరసాపురం:** గణిత మేధావి రామానుజన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజీబీఎస్ మహిళా కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.నీరజ, ఎన్ఎస్ఎస్‌పీవో రజని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీగౌతమి పాఠశాలలో విద్యార్థులకు రామానుజన్ చరిత్ర, గణితశాస్త్రంలో ఆయన చేసిన అద్భుతాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.రామచంద్రరావు, సూపరింటెండెంట్ ఎండీ ఘఫార్‌ఖాన్ పాల్గొన్నారు. శ్రీసూర్యా కళాశాలలో రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. వైఎస్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు ఆధ్వర్యంలో వేడుక జరిగింది. భాష్యం పాఠశాలలో విద్యార్థులకు మ్యాథ్స్ ప్రాజెక్టల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ వి.ఆంజనేయులు, సూపరింటెండెంట్ బళ్ల స్వాతి పాల్గొన్నారు.




## పాలకొల్లు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రామానుజన్ జయంతి

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం
ప్రభుత్వ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. టి. రాజరాజేశ్వరి గణిత శాస్త్ర విభాగం అధ్యాపకులు, రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

10:38 pm,22nd Dec 2023

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

**పాలకొల్లు :** స్థానిక ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యాసరచన, స్టడీ ప్రాజెక్ట్ పోటీలు నిర్వహించిన ప్రశంసాపత్రాలు అందించారు.

Date: 2023-12-23, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఈనాడు
epaper.eenadu.net

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** దాతృత్వంలో ఆర్యవైశ్యులదే అగ్రస్థానమని ఆకోవకు చెందిన దివంగత దాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి పేరు పాలకొల్లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. విద్యాదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి జయంతి వేడుకలను అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో 20 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. రక్తదానశిబిరం నిర్వహించారు. అద్దేపల్లి మనుమడు మోహన్‌దాస్, రేపాక వీర్రాజు, సలాది శ్రీనివాసరామానుజన్, చవ్వాకుల కుమార్, ప్రిన్సిపల్ రాజరాజేశ్వరిలను ఎమ్మెల్యే సత్కరించారు. గాయకుడు అంబటి రాజు ఆలపించిన గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జనసేన, భాజపా, తెదేపా నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

Date : 14/02/2024 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo :

సాక్షి

# డిగ్రీ కళాశాలలో సరస్వతి పూజ



సరస్వతి పూజ చేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యానారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతిదేవి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలతో విద్యార్థులందరూ ఉత్తమ విద్యనభ్యశించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వసంత పంచమి సందర్భంగా గీతామందిరం గురువులు స్వామీ రామానందగిరి మహరాజ్ ఆధ్వర్యంలో కళాశాలలో సరస్వతి పూజ చేశామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ధర్మపరిరక్షణ సమితి అధ్యక్షుడు గాదె వెంకన్న, శీరం ఆనందకృష్ణ, కేవీఎల్ నరసింహరాజు, చెరుకూరి శ్రీనీవాస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఘనంగా అద్దేపల్లి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

స్వాతంత్ర్య సమర యోధులు, విద్యాదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 125వ జయంతి వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు స్థానిక ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మాటూరి నర్సింహమూర్తి, వంగా నరసింహారావు, జక్కంపూడి కుమార్, ఉన్నమట్ల కబర్థి, రేపాక ప్రవీణ్ భాను పాల్గొన్నారు.

Date: 2024-02-14, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

# అద్దేపల్లి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

## ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు: పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు



పాలకొల్లు నుంచి వైభవ్ న్యూ గోదావరి ప్రతినిధి ఉదయభాస్కర్: దివంగత మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్యనారాయణమూర్తి పాలకొల్లుకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచాయని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి జయంతోత్సవాలు ఏఎస్ఎన్ ఎం గవర్నమెంట్ కాలేజీలో మంగళవారం ఘనంగా జరిగాయి విద్యా దాత దాన కర్ణుడు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అని ఎమ్మెల్యే నిమ్మల కొనియాడారు ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 20 మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు పంపిణీ, చేశారు.విద్యా దాత దాన కర్ణుడు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అని అటువంటి వారి గురించి భవిష్యత్ తరాలకు తెలివాలన్న ఉద్దేశంతోనే ఏడాది పాటు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రతినెల జరిగే అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అద్దేపల్లి విగ్రహానికి ఎమ్మెల్యే రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సేవా కార్యక్రమంలో భాగంగా 20 మంది దివ్యాంగులకు ట్రైసైకిలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అద్దేపల్లి మనవడు మోహన్ దాస్, చవాకుల కుమార్, రేపాక వీర్రాజు, సలాది శ్రీనివాస రామానుజన్, కళాశాల ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరిలను ఎమ్మెల్యే రామానాయుడు సత్కరించారు. సభలో వంగా నరసింహారావు, జనసేన జిల్లా కార్యదర్శి బోనం చినబాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉన్నమట్ల కబర్ది, ఎంఈఓ గుమ్మళ్ళ వీరస్వామి, జజెపి పట్టణ అధ్యక్షుడు జక్కంపూడి కుమార్, కోలాటి పెద్దిరాజు, తదితరులు అద్దేపల్లి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో రేపాక ప్రవీణ్ భాను, మాటూరి వీర వెంకట నరసింహమూర్తి, శ్రీకాకొల్లు కామేశ్వరరావు, ముచ్చర్ల సత్యనారాయణ, జీవి, పెచ్చేట్టి బాబు, బోనం మునుసుబు, కొమ్ముల మురళీకృష్ణ పాలవలస తులసిరావు, కోడి విజయభాస్కర్, మేడిశెట్టి కేశవ, పీతల శ్రీను, కొలుకులూరి జయప్రకాష్, పాముల రజిని, కొండ్రెడ్డి సూరిబాబు, నెక్కంటి ఆదినారాయణ, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సభ సంధానకర్తగా రావూరి వెంకట అప్పారావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాలకొల్లు గద్దర్ అంబటి రాజు ఆలపించిన పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలి

**ప్రజాశక్తి - పాలకొల్లు**

మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలని మాజీ ఎంఎల్ఎ బంగారు ఉషారాణి కోరారు. స్థానిక శంభేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ తరపున భారీగా ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు మాటూరి నారాయణ మూర్తి, కలగా అచ్చయ్య శాస్త్రి, రేపాక ప్రవీణ్ భాను, సంఘం అధ్యక్షులు మాటూరి రామ్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా ఫెమినా లయన్స్ క్లబ్ సహకారంతో కళాశాలలోని మహిళా సాధికారత విభాగం వారు సదస్సు నిర్వహించారు. మార్చి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ విద్యార్థినుల ఆరోగ్యం, ఏకాగ్రత, పరిశుభ్రత, పౌష్టికాహారం, ఆర్థికంగా ఎదగడానికి కొన్ని కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారందరికీ కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరిని సత్కరించారు.



భీమవరం : మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున శివ

ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాలేజీలో విద్యార్థుల తల్లులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సభకు నిర్మలా కుమారి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వై.మధురాజు, లెక్చలర్లు టి.అక్కిరాజు, సిహెచ్ చైతన్య పాల్గొన్నారు.

కోటిపల్లి బాబు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరవాసరం పంచాయతీ కార్యాలయం వద్ద పలువురు మహిళా సర్పంచులను, ఎంపిటిసిని, మహిళా ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**ఉండి :** స్త్రీలను గౌరవించడం అందరి బాధ్యతని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైసిపి ఉండి సీనియర్ నాయకులు గుండాబత్తుల సుబ్బారావు నివాసంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా వీరు పాల్గొని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, వైస్ ఎంపిపి గుత్తుల కనకమహాలక్ష్మి కృష్ణ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు పాల్గొన్నారు.

**పాలకోడేరు :** గొరగనమూడి గ్రామంలోని హెల్త్ సెంటర్లో

Date: 2024-03-09, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

సాక్షి

# ఘనంగా జల దినోత్సవం



పాలకొల్లు సెంట్రల్: జలదినోత్సవంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి



నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరంలో నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: భూమి మీద నివసించే అన్ని ప్రాణులకు నీరు జీవనాధారమని అటువంటి నీటిని వృదా చేయకుండా చూడాల్సిన భాధ్యత మనందరి పైన ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ నీటి వృదాను అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు నీటి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నీటి ఇబ్బందులకు బెంగుళూరును ప్రస్తుత ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వంశీ జగపతిబాబు, దినకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జేసీఐ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవి శంకర్, స్వరూప్‌సింగ్, విజయలక్ష్మి, నోబుల్‌రాజ్, పివి రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జివిఎస్‌విఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## నరసాపురంలో..

నరసాపురం రూరల్: నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో నీటి అవసరాలకు కొరత ఉండదని, నీటిని దుర్వినియోగం చేయడం వల్ల రాబోయే తరాలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల న్యాయ సేవా సంస్థ ఉచిత న్యాయవాది దొంగ నరసింహరాజు. యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్‌లు అన్నారు. శుక్రవారం నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామ సచివాలయం-2 వద్ద మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. నీటి ప్రాముఖ్యతను ప్రతీతిఒక్కరూ గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# నీటిని పొదుపు చేయాలి

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



నరసాపురంలో..

ప్రజాశక్తి - నరసాపురం

ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసాపురం యుకె వనితా క్లబ్ వారు నీటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, వనితాక్లబ్ రీజనల్ చైర్‌పర్సన్, తెలుగు యువత జిల్లా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలో నీటి 70 శాతం అని, దానిలో మంచినీరు మూడు శాతమేనని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం నీటిని పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నీరే మానవునికి జీవనాధారమన్నారు. నీరు లేకపోతే మనిషి మనుగడే లేదన్నారు. అధ్యక్షురాలు పుప్పాల ఉమా మహేశ్వరి మాట్లాడుతూ మాట్లాడారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులకు 40 రోజుల పాటు రూ.మూడు వేల విలువైన సాయంకాలం స్నాక్స్ అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి స్వర్ణలత, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషా కమల, సుంకర రాజకుమారి, గంటా వెంకటరమణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో నీటి అవసరాలకు కొరత ఉండదని నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, దొంగ నరసింహరాజు, నక్కా ఆనందబాబు అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్ష్మనేశ్వరం గ్రామ సచివాలయం-2లో సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి నీటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగాన్యాయవాదులు మాట్లాడారు.

**పాలకొల్లు :** పాలకొల్లు డిఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి, పాలకొల్లు జెసిఐ ప్రతినిధులు విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. పట్టణ ప్రజలకు నీటి సంరక్షణ, పొదుపు ఆవశ్యకతను వివరించే కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ స్వరూప్ సింగ్ , విజయలక్ష్మి, డాక్టర్ పివి.రమణ, పిఓ నోబుల్ రాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు. పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రసాయనశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ యామిని, రసాయనశాస్త్ర అధ్యాపకులు వంశీ, జగపతిబాబు, ఆంగ్ల విభాగం నుంచి దినకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నీటిని పొందుపుగా వాడుకోవాలని జివిఎస్‌విఆర్‌ఎం మున్సిపల్ స్కూల్ హెచ్‌ఎం రాయపూడి భవానీ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని జివిఎస్‌విఆర్‌ఎం మున్సిపల్ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడారు. నీటిని మనం పొదుపుగా వాడుకుని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. ప్రపంచంలో భారీ యుద్ధాల్లో చనిపోయిన వారి కన్నా కలుషితమైన నీటిని తాగడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువ అన్నారు.

**భీమవరం రూరల్ :** ఎన్నో జల వనరులు ఉన్నప్పటికీ 3 శాతం మాత్రమే నీటిని ఉపయోగించుకుంటున్నామని పర్యావరణ శాస్త్రవేత్త యూత్ హాస్టల్స్ నాయకులు డాక్టర్ మట్లపూడి సత్యనారయణ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్కార్ స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. సత్యనారయణ మాట్లాడుతూ చాలా చోట్ల నీటి ఇబ్బందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.కుమారి, కె.కుమారి, ఎస్‌కె.చాన్ భాషా పాల్గొన్నారు.

Date: 2024-03-23, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

# సెమిస్టర్ ఫలితాల్లో ఏఎస్ఎన్ఎంకు ద్వితీయ స్థానం



మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్, ఏప్రిల్ 27 : స్థానిక ఏఎస్ ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రస్థాయిలో డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలి తాల్లో ఇంటర్న్‌షిప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజ రాజేశ్వరి తెలి పారు. కళాశాలలో శనివారం జరిగిన 57వ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈసందర్భంగా ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డులను పలు పోటీల్లో విజేతలకు బహుమ తులు అందజేశారు. అటానమస్ స్టేటస్‌ను పొడిగించినట్టు తెలిపారు. కార్యక్రమ ంలో వైస్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ, ఐక్యూఏసి కోర్డినేటర్ కె.భద్రాచలం, విద్యార్థి యూని యన్ కమిటీ కన్వీనర్ ఎన్ ఉషారాణి పాల్గొన్నారు.